సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 26 । మార్చి । 2023



భక్తుల వితరణ


నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెంలో కోట సత్తెమ్మ అమ్మవారికి దండుపాటి ఆశోక్‌కుమార్, చప్పిడి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు శనివారం వెండి పళ్లెం, చెంబు సమర్పించారు.




అన్నదానానికి విరాళం

పిఠాపురం: పాదగయ క్షేత్రంలో నిత్యాన్నదానానికి వల్లూరి వీరభద్రరావు (విరవ) శనివారం రూ.లక్ష విరాళంగా సమర్పించినట్టు ఆలయ ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు శనివారం 6,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 1850, మధ్య డెల్టాకు 1200, పశ్చిమ డెల్టాకు 3,200 క్యూసెక్కుల నీటిని వదిలారు.



న్యూస్‌రీల్

నేడు రోడ్డు కం రైలు వంతెనపై రాకపోకలు బంద్



రోడ్డు కం రైలు వంతెన

కొవ్వూరు: రోడ్డు కం రైలు వంతెనపై ఫుట్‌పాత్‌లు, హ్యాండ్ రైలింగ్‌ల మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ వాహన రాకపోకలను నిలిపివేయనున్నట్లు ఆర్అండ్‌బీ ఎస్ఈ ఎస్‌బీవీ రెడ్డి తెలిపారు. భారీ క్రేన్‌ల సాయంతో ఫుట్‌పాత్‌ల పనులు చేపట్టనున్నందున ట్రాఫిక్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వంతెనకు రెండు వైపులా పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. కొవ్వూరు – రాజమహేంద్రవరం మధ్య రాకపోకలు సాగించే వాహనదారులు గామన్ ఇండియా బ్రిడ్జి, ధవళేశ్వరం ఆనకట్ట మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు.

5.12 లక్షల కిలోల పొగాకు విక్రయాలు



దేవరపల్లి వేలం కేంద్రంలో జరుగుతున్న పొగాకు కొనుగోళ్లు

దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఐదు వేలం కేంద్రాల్లో శనివారం నాటికి 5,12,681 కిలోల పొగాకు కొనుగోలు చేసినట్టు పొగాకు బోర్డు రీజినల్ మేనేజరు జీఎల్‌కే ప్రసాద్ తెలిపారు. 1995 బేళ్లు వేలం కేంద్రానికి రైతులు తీసుకురాగా, 1726 బేళ్లు కొనుగోలు చేశారన్నారు. కిలో గరిష్ఠ ధర రూ.210 కాగా, సగటు ధర రూ.203 రైతులకు లభించిందన్నారు. దేవరపల్లి వేలం కేంద్రంలో రూ.198.23, జంగారెడ్డిగూడెం-1 వేలం కేంద్రంలో రూ.209, జంగారెడ్డిగూడెం-2లో రూ.205.83, కొయ్యలగూడెంలో రూ.202.59, గోపాలపురంలో రూ.206 సగటు ధర లభించిందన్నారు. ఎన్ఎల్ఎస్ సగటు ధర రూ.203.45 లభించగా, ఎస్‌బీఎస్ సగటు ధర రూ.196 లభిందని ఆయన వివరించారు.

జేసీ తేజ్‌భరత్‌కు కలెక్టర్ అభినందన



జేసీ తేజ్‌భరత్‌ని అభినందిస్తున్న రాధికా రస్తోగి తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ఐఏఎస్‌లకు ప్రేరణ కలిగించేందుకు ముస్సోరిలో ఇటీవల 45 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో పాల్గొని 'భారత్ దర్శన్' అంశంపై గ్రూప్ ప్రజెంటేషన్ విభాగాల్లో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ ప్రతిభ కనబరిచారు. మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆయనను కలెక్టర్ కె.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో అభినందించారు. శిక్షణానంతరం జరిగిన పోటీ పరీక్షల్లో 139 మంది పాల్గొనగా తేజ్‌భరత్ ప్రథమ స్థానం దక్కించుకున్నారన్నారు. 'భారత దర్శనం' పరీక్షను 139 మంది ఐఏఎస్ అధికారులు రాశారు. అందులో చక్కటి ప్రతిభ చూపి బ్యాచ్‌లోనే ప్రథమ స్థానంలో నిలిచారు. జేసీ భరత్‌కు డీఆర్వో జి.నరసింహం, ఇతర రెవెన్యూ, జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

యాంటీభయోటిక్‌లు

- వైద్యుని చీటీ లేకుండానే యాంటీబయోటిక్స్ విక్రయం
- మెడికల్ షాపుల వద్ద విచ్చలవిడిగా అమ్మకాలు
- తాజాగా మందుల అమ్మకాలపై నిఘా నేత్రం ఏర్పాటు
- మెడికల్ షాపుల్లో సీసీ కెమెరాలతో నియంత్రణ
- తరచూ మందుల వాడకంతో పెనుముప్పు తప్పదంటున్న వైద్యులు



కంబాలచెరువు (రాజమహేంద్రవరం): చిన్నా చితకా రోగాలకు కూడా యాంటీబయోటిక్స్ వాడటం ఆందోళనకరంగా పరిణమించింది. సొంత వైద్యంగా ఎవరికి వారు మెడికల్ షాపులకు వెళ్లి వీటిని కొని తెచ్చుకుని వాడేస్తున్నారు. తాత్కాలిక ఉపశమనం కలిగించినా భవిష్యత్‌లో శరీరానికి ఇవి ఎంత ముప్పు కలిగిస్తాయో గమనించడం లేదు. ఈ పరిస్థితులను గుర్తించిన ప్రభుత్వం ఈ విచ్చలవిడి మందుల విక్రయానికి బ్రేక్ వేసి, వినియోగాన్ని నియంత్రించాలని బలంగా సంకల్పిస్తోంది. వైద్యుని చీటీ ద్వారా మాత్రమే అమ్మాలనే నిబంధనను ఇకపై కఠినతరం చేస్తోంది. ఈ దిశగా ఔషధ నియంత్రణ శాఖ నడుం బిగించింది.

సీసీ కెమెరా తప్పనిసరి

మందుల షాపుల్లో ఏ మందు అడిగినా అమ్మేస్తున్నారు. యాంటీబయోటిక్స్ కూడా. వైద్యుడి చీటీ ఉంటేనే యాంటీబయోటిక్స్ విక్రయించాలనే నిబంధనను మెడికల్ షాపుల నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. ఇలాంటి వారిపై ఇక నుంచి నిఘా పెట్టేందుకు జిల్లా ఔషధ నియంత్రణ శాఖాధికారులు రంగం సిద్ధం చేశారు. దుకాణ యజమానులు, అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందు కోసం ప్రతి మెడికల్ షాపు వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆదేశించించారు. నిఘా నేత్రం పరిధిలోనే అమ్మకాలు జరగాలని స్పష్టం చేస్తున్నారు. అమ్మిన మందులకు కచ్చితంగా కంప్యూటరైజ్డ్ బిల్లు ఇవ్వాల్సి ఉంటుందని ఆదేశిస్తున్నారు. సీసీ కెమెరాలో రికార్డులను, కంప్యూటర్‌లో నమోదైన వివరాలను పరిశీలించి తేడా వస్తే చర్యలు తీసుకోనున్నారు. పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 3,700 మందుల దుకాణాలున్నాయి. జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో ఏడుగురు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ల బృందం తనిఖీలు చేపడుతోంది. సీసీ కెమెరాల ఏర్పాటు, కంప్యూటర్ బిల్లుల నిర్వహణ వంటి అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

బెంజోడైజపిన్ మందుల అమ్మకాలకు బ్రేక్

మత్తు కలిగించే అల్‌ప్రోజోలమ్, బెంజోడైన్ వంటి మాత్రలను చాలా మంది నిద్రపట్టక వాడుతుంటారు. ఇవి పక్కదారి పడుతున్నాయి. సారా వ్యాపారులు బెంజోడైజపిన్ మందులను అధికంగా కొనుగోలు చేస్తున్నారు. సారా తయారీలో వీటిని వినియోగిస్తున్నారని తెలుస్తోంది. ఈ మందు కలిపిన సారా తాగే వారు మరింత అనారోగ్యం పాలవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఈ విధంగా కొంత మంది ప్రాణాలు కోల్పోయిన విషయం బయటపడింది. మందుల దుకాణంలో సీసీ కెమెరాల నిఘా, కంప్యూటరైజ్డ్ బిల్లుల పద్ధతి ఉంటే ఇలాంటి దొడ్డిదారి అమ్మకాలకు చెక్ పెట్టవచ్చని ఔషధ నియంత్రణాధికారులు భావిస్తున్నారు.



యాంటీ బయోటిక్స్ తరచూ వాడితే..

- **శరీరంలో తీవ్ర ఇన్‌ఫెక్షన్ ఉంటే వైద్యుని సూచన మేరకు యాంటీబయోటిక్ వాడాలి.**
- **లేకుంటే ఎసిడిటీ వచ్చి అల్సర్లుగా మారే** ప్రమాదం ఉంది.
- నిరంతరం వాడితే తర్వాత పెద్ద అనారోగ్య మొస్తే పని చేయకుండా పోతాయి.
- అతిగా వాడితే శరీరంలో బ్యాక్టీరియా నాశనం కాదు.
- శరీరంలో కణం, మ్యూకస్ పొరలు దెబ్బ తింటాయి.
- పొట్ట, పేగుల్లో రక్షణ వ్యవస్థగా ఉండే మంచి బ్యాక్టీరియా దెబ్బ తింటుంది.
- శరీరంలో రక్షణ వ్యవస్థ శక్తిమంతంగా పని చేయలేదు.
- తెల్లరక్తకణాలు నశించిపోతాయి.
- ప్రధానంగా లివర్, కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మందుల దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి అమ్మకం కంప్యూటర్‌లో నమోదు కావాలి. వైద్యుల సూచన మేరకు హెచ్‌హెచ్1 డ్రగ్స్ అమ్మకాలు జరగాలి. నిబంధలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే సంబంధిత దుకాణం, యజమానులపైనా చర్యలు తప్పవు. యాంటీబయోటిక్స్ అమ్మకాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. వైద్యుని చీటీ లేకుండా అమ్మినట్లు తనిఖీల్లో పట్టుబడితే నెల రోజులు దుకాణం మూసివేయిస్తాం. అవసరమైతే అనుమతులు రద్దు చేస్తాం.

– నాగమణి, సహాయ సంచాలకులు, ఔషధ నియంత్రణ శాఖ

విదేశీ విధానం అమలు కావాలి



యాంటీబయోటిక్స్ వాడకం ప్రాణాంతకంగా తయారైంది. వీటి వాడకాన్ని తగ్గించకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. విదేశాల్లో యాంటీబయోటిక్స్ కొనుగోలు చేశాక, ఆ చీటీపై 'ఇక చెల్లదు' అనే ముద్ర వేస్తారు. దీంతో ఆ చీటీతో తర్వాత యాంటీబయోటిక్స్ కొనుగోలు చేయలేరు. ఇక్కడ డాక్టర్ రాసిన చీటీ చూపించి ఎన్నిసార్లయినా యాంటీబయోటిక్స్ కొని తెచ్చుకుని వాడేసుకుంటున్నారు. ఈ విధానం మారాలి.

– డాక్టర్ కర్రి రామారెడ్డి, మానస ఆసుపత్రి, రాజమహేంద్రవరం

వసతి గది కావాలంటే బయోమెట్రిక్ వేయాలి

అన్నవరం దేవస్థానంలో కొత్త పద్ధతి



గది చెకౌట్ సమయంలో బయోమెట్రిక్ వేస్తున్న భక్తుడు

అన్నవరం: స్థానిక వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సత్రాల్లో గదులు అద్దెకిచ్చే ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా ఈఓ చంద్రశేఖర్ అజాద్ చర్యలు తీసుకున్నారు. ఇకపై రత్నగిరిపై బస చేసే భక్తులు గదిలో దిగేటప్పుడు, గదిని ఖాళీ చేసేటప్పుడు (చెకిన్, చెకౌట్ సమయంలో) తప్పని సరిగా 'బయోమెట్రిక్' వేయాలి. శనివారం రాత్రి నుంచే ఈ పద్ధతిని అమలులోకి తెచ్చారు. ఒకరు గది అద్దెకు తీసుకుని బయోమెట్రిక్ వేసి మరొకరు గది ఖాళీ చేసేటప్పుడు బయోమెట్రిక్ వేస్తే సిస్టమ్‌లో నమోదు కాదు. దీంతో తప్పకుండా చెకిన్, చెకౌట్ సమయంలో ఒక్కరే బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. ఇలా గడువు లోపల జరగకపోతే మరో రోజు అద్దె కిచ్చినట్టు సిస్టమ్‌లో నమోదవుతుంది. గతంలో సత్రం గదిలో దిగిన వారు గడువు కన్నా ముందు ఖాళీ చేస్తే ఆ గది వేరొకరికి అనధికారికంగా ఇచ్చి ఆ అద్దెను సిబ్బంది తీసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని గది ఖాళీ అయిన విషయం ఈ బయోమెట్రిక్ ద్వారా తెలిసిపోతుందని అధికారులు తెలిపారు. ఈ విధానంతో దేవస్థానం ఆదాయం పెరగడంతో పాటు భక్తులకు గదుల లభ్యత కూడా పెరిగే అవకాశం ఉంది.

రత్నగిరికి భక్తుల తాకిడి

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. సుమా రు 30 వేల మంది భక్తులు సత్యదేవుని దర్శించి పూజలు చేసినట్టు అధికారులు తెలిపారు. స్వామివారి వ్రతాలు రెండు వేలు జరిగాయి. స్వామివారి దర్శనానికి రెండు గంటలు, అంతరాలయ దర్శనానికి గంట సమయం పట్టింది. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో ప్రదక్షణ చేశారు. రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

జగన్ హయాంలో బీసీలకు అగ్రాసనం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ప్రశంస



రాయుడు రాకేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న కృష్ణయ్య. చిత్రంలో జక్కంపూడి రాజా తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం సిటీ) : బీసీల పక్షాన నిలబడిన దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో 'హలో బీసీ.. చలో రాజమహేంద్రవరం' పేరిట శనివారం జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టడంతో ఎంతో మంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యను చదివారన్నారు. ఇంజినీర్లుగా, డాక్టర్లుగా ఎదిగారన్నారు. విద్యారంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా బీసీలు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇటీవల జరిగిన 18 ఎమ్మెల్సీ సీట్లకుగాను 11 బీసీలకు కేటాయించారన్నారు. మంత్రి వర్గంలో కూడా 11 మందికి స్థానం కల్పించారన్నారు. అలాగే వెనుకబడిన తరగతుల అభివృద్ధికి రూ.38,000 కోట్లు కేటాయించారన్నారు.

కేంద్రం పిసరంత బడ్జెట్

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లతో పాటు రూ.2 లక్షల కోట్లతో బీసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్లపై కేంద్రంతో పోరాడుతూనే ఉంటామని కృష్ణయ్య చెప్పారు. కేంద్రం బడ్జెట్‌లో బీసీలకు అతి తక్కువ కేటాయించిందన్నారు. రూ.2 లక్షల కోట్లు కేటాయించి, ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. క్రీమీలేయర్ ఎత్తివేయాలని, హైకోర్టు, సుప్రీంకోర్టులో జడ్జి పోస్టుల్లో బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన రాయుడు రాకేష్(కాకా)కు ఆయన నియామకపత్రం అందజేసి అభినందించారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, తమ కుటుంబ రాజకీయ ఎదుగుదల వెనుక బీసీల అండ ఎంతో ఉందన్నారు. చట్టసభలో బీసీల గళం విన్పించడానికే కృష్ణయ్యకు జగన్ రాజ్యసభ అవకాశం కల్పించారన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం ప్రాంతీయ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ బోను దుర్గా నరేష్ యాదవ్, నాయకులు నరవ గోపాలకృష్ణ, కోడి ప్రవీణ్ పోతుల వరప్రసాద్, పితాని ప్రసాద్, హేమ, డాక్టర్ అనుసూరి పద్మలత, శ్రీదేవి, తుల్లి పద్మావతి, వాసంశెట్టి పెద్ద వెంకన్న, కొండ్రపు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాధికారిత దిశగా అడుగులు

- వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద
- రూ.276.33 కోట్లు మేర జమ



పొదుపు సంఘాల మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎంపీ భరత్‌రామ్, ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): మహిళల ఆర్థిక సాధికార దిశలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద 3 విడతల్లో ఇప్పటివరకూ రూ.. 829.44 కోట్లు మేర ఖాతాలకు జమ చేసినట్లు కలెక్టర్ మాధవీలత తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం ఆసరా పథకాన్ని ప్రారంభించగా కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో కలెక్టర్, లబ్ధిదారులు పాల్గొన్నారు. సీఎం కార్యక్రమం ముగివాఖ కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా స్వయం శక్తితో అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వైఎస్సార్ ఆసరా కింద జిల్లాలో మూడో విడత కింద 32,491 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 276.33 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు...


డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సుస్థిరమైన ఆదాయం పొందాలనే సదాశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తోడ్పాడుతున్నారన్నారు. అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి ఆయన కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డీఏ ఎస్. సుభాషిణి, జిల్లా, మండల సమైఖ్యా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు 'ఆసరా'గా..

అనపర్తి: వైఎస్సార్ ఆసరా పథకం కింద మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శనివారం స్థానిక తేతలి రామిరెడ్డి, మంగాయ్యమ్మ కళావేదిక ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా మూడోవిడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీ పాల్గొని మాట్లాడారు.

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలకు ఆసరా నమూనా చెక్కును నాయకులతో పాటు కలెక్టర్ మాధవీలత, డీఆర్‌డీఓ పీడీ ఎస్.సుభాషిణి తదితరులు నమూనా చెక్కును అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పొదుపు సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు.


మాట ప్రకారం మాఫీ...



మహిళలను రుణ విముక్తుల్ని చేసేందుకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని అమలు చేయడం సంతోషకరం. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీకి ఈ పథకం కింద ఏటా సాయమందిస్తూ నాలాంటి వారి బతుకుల్లో ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు సీఎం జగనన్న కృషి చేస్తున్నారు. మా గ్రూపు తీసుకున్న రూ.4 లక్షలు రుణానికి ఇప్పటివరకు రూ.2.28 లక్షలు రుణ మాఫీ చేశారు.

– ఎం. అమ్మాజీ, ఓంసాయి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు, రాజమహేంద్రవరం

మెరుగైన ఆర్థిక పరిస్థితి



కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులతో ఎంతో సతమతమయ్యేవారం. ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో చేరాక బ్యాంకు నుంచి రుణ సౌకర్యం పొందాం. టైలరింగ్ వృత్తి చేస్తూ మరో వైపు ఇంటి వద్దనే చిన్నపాటి బట్టల వ్యాపారం చేస్తున్నాం. ఆర్థిక పరిస్థితులు కొంత మెరుగుపడ్డాయి. అమర్ సాయి బాబా గ్రూప్ ద్వారా రూ. 5 లక్షలు తీసుకుంటే 3వ విడతగా రూ.2.51 లక్షల మేర రుణం తీరింది.

– జీవీ ఉమామహేశ్వరి, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఇ.ఐ.ఎ. నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, దేచెర్ల గ్రామం లోని సర్వే నెం.17, 23/1, 2, 3 & 4 వద్ద 3.238 హెక్టార్ల ప్రాంతంలోని మొరం/కంకర, మట్టి, బల్లాస్ట్ మరియు రోడ్ మెటల్ మైనింగ్ కొరకు మెస్సర్స్ శ్రీ కోట్ల సందీప్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. కంపెనీ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ శ్రీ కోట్ల సందీప్ డోర్ నెం. 76-5-31/4, గాంధీపురం-2, శ్రీలక్ష్మీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5, గానుగు వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533101
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం : రెవెన్యూ సర్వే నెం.17, 23/1, 2, 3 మరియు 4, దేచెర్ల గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా. విస్తీర్ణం : 3.238 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీ కోట్ల సందీప్, ప్రొప్రయిటర్ మొబైల్ నెం.: 9959575999
4. చిరునామా : మెస్సర్స్ శ్రీ కోట్ల సందీప్ డోర్ నెం. 76-5-31/4, , గాంధీపురం-2, శ్రీలక్ష్మీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5, గానుగు వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా - 533101
5. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.40.0 లక్షలు (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)
6. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : మొరం/గ్రావెల్, మట్టి, బల్లాస్ట్ మరియు రోడ్ మెటల్ సాలీనా 55,980 ఘ.మీ./మైనింగ్
7. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :
   తేది : 26-04-2023
   సమయం: మధ్యాహ్నం 2:00 గం॥లకు
   ప్రదేశం : నారాయణ స్టోన్ క్రషర్ ఆవరణలో, ఆర్‌ఎస్ నెం. 72/16, 72/24, అరాలమ్మ పుంత రోడ్, దేచెర్ల గ్రామం, హెచ్/ఓ: ఐ. పంగిడి పంచాయితీ, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
8. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు) :

a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ, ఏలూరు.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా
d) జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయం, పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీసర్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ - 520 010, ఆంధ్రప్రదేశ్.
e) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (యస్ఇఐఎఎ), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
f) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
g) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, మాధవధార ఉడా కాలనీ, మాధవ ధార మెయిన్ రోడ్, విశాఖపట్నం - 18.
h) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్య పేట, కాకినాడ.
i) రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదవరి జిల్లా.
j) తహసీల్దార్ వారి కార్యాలయం, కొవ్వూరు గ్రామం మరియు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
k) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, దేచెర్ల గ్రామం, ఐ. పంగిడి పంచాయితీ, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవ్వరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 25-03-2023
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

- వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ మాధవీలత
- అనపర్తిలో 100 పడకల ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రి ప్రారంభం



ఏరియా ఆసుపత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత. చిత్రంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులు

అనపర్తి: వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తోందని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. అనపర్తి సామాజిక ఆసుపత్రిని ప్రభుత్వం 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసింది. దీనిని ఆమె శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. నాడు - నేడు పథకం ద్వారా సర్కారీ బడులు, ఆసుపత్రుల ఆధునీకరణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని గుర్తు చేశారు. ప్రతి మనిషికీ ఆరోగ్యం చాలా ముఖ్యమనే విషయం కోవిడ్ సమయంలో అందరికీ అవగతమైందన్నారు. దీనికి అనుగుణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంచే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు రూపొందిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని చెప్పారు. రోగులకు వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో సేవలందిస్తూ ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయిన అనపర్తి ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యుల నియామకానికి, మౌలిక సదుపాయాలు, వసతుల కల్పనకు కృషి చేయడం ద్వారా ఆదర్శవంతంగా నిలిపేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పిలుపు మేరకు అనపర్తి ఏరియా ఆసుపత్రి నిర్వహణ, అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములవుతున్న దాతలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. 100 పడకల ప్రభుత్వాసుపత్రితో అనపర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక సాకారమైందని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ, అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాలు గుర్తించి గతంలో తాను అనపర్తి ఏరియా ఆసుపత్రిగా స్థాయి పెంపు చేయించానని చెప్పారు. అనంతరం వచ్చిన పాలకుల ప్రోత్సాహం లేక 30 పడకల ఆసుపత్రిగానే కొనసాగిందని అన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు తమ వ్యక్తిగత అభివృద్ధి కాకుండా ప్రజల అభివృద్ధే లక్ష్యం కావాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో సమర్థతకు పట్టం కట్టాలని కోరారు. శాసనసభ స్పీకర్ ఓఎస్‌డీ పడాల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, గత టీడీపీ హయాంలో కెనాల్ రోడ్డు అభివృద్ధి, అనపర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంపు విషయంలో నియోజవర్గ ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు. అప్పటి ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి కృషితో అనపర్తి సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ 2014లో వచ్చిన జీఓకు తదనంతరం టీడీపీ పాలనలో చంద్రగ్రహణం పట్టిందని, సుమారు తొమ్మిదేళ్ల తరువాత ఆ గ్రహణం వీడి ఆసుపత్రి అప్‌గ్రేడ్ కావడం ఆనందంగా ఉందని అన్నారు. ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి, ఉప సర్పంచ్ చిర్ల వీరరాఘవరెడ్డి కూడా ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సనత్‌కుమారి, రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కర్రి వెంకట ముకుందరెడ్డి, అనపర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కర్రి దాసు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ టెక్నాలజీ కోర్సుకు జాతీయ గుర్తింపు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూ-కాకినాడ అందిస్తున్న ఫుడ్ టెక్నాలజీ కోర్సుకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ల్యాబొరేటరీస్ (ఎన్‌ఏబీఎల్) గుర్తింపు వచ్చింది. జేఎన్‌టీయూకే ఉప కులపతి డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్ ఆధ్వర్యాన తన కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఎస్.హేమచంద్రారెడ్డి శనివారం ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రంలో ఈ ఒక్క వర్సిటీకే ఈ గుర్తింపు రావడం సంతోషకరమని అన్నారు. జాతీయ స్థాయి అక్రిడిటేషన్ గుర్తింపుతో పాటు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ కూడా రావడం సంతోషంగా ఉందని చెప్పారు. వీసీ డాక్టర్ ప్రసాదరాజు మాట్లాడుతూ ఆహార పరిశ్రమలు, తయారీదారులు, వ్యాపారులకు తక్కువ ధరలకే నాణ్యమైన పరీక్షలు నిర్వహించి నాణ్యమైన ఆహారం తయారయ్యేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా కాకినాడ పోర్టులో దిగుమతి చేసుకున్న ఆహార నమూనాలను పరీక్షించడం ద్వారా ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. డాక్టర్ మాలోతు రమేష్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో ఎగుమతి తనిఖీ మండలి, అగ్రికల్చరల్ ప్రాసెస్ ఫుడ్ ప్రొడక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అక్రిడిటేషన్ సాధించేందుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఇ.ఐ.ఎ. నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం, దుద్దుకూరు గ్రామము లోని సర్వే నెం.334 వద్ద 0.809 హెక్టార్ల ప్రాంతంలోని బల్లాస్ట్, రోడ్ మెటల్ మరియు బండరాయి మైనింగ్ కొరకు మెస్సర్స్ శ్రీ వాసవి గ్రానైట్స్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. కంపెనీ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ శ్రీ వాసవి గ్రానైట్స్ డోర్ నెం. 4-107, కొండేపాటివారి వీధి, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా - 534313.
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం : రెవెన్యూ సర్వే నెం.334, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా - 534313. విస్తీర్ణం : 0.809 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీ ఎన్. సూరిబాబు, మొబైల్ నెం.: 9393102990, చిరునామా : మెస్సర్స్ శ్రీ వాసవి గ్రానైట్స్ డోర్ నెం. 4-107, కొండేపాటివారి వీధి, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా - 534313. ఆంధ్రప్రదేశ్.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.10.0 లక్షలు (అక్షరాల పదిలక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : బల్లాస్ట్, రోడ్ మెటల్ మరియు బండరాళ్ళు సాలీనా 5,064 ఘ.మీ./మైనింగ్
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :
   తేది : 27-04-2023
   సమయం: మధ్యాహ్నం 12:00 గం॥లకు
   ప్రదేశం : మెస్సర్స్ హనుమ మెటల్స్ ఆవరణలో, ఆర్‌ఎస్ నెం. 164/2, 315/1, జి.ఎన్.టి. రోడ్డు, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు) :

a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ, ఏలూరు.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా
d) జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయం, పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీసర్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ - 520 010, ఆంధ్రప్రదేశ్.
e) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (యస్ఇఐఎఎ), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
f) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
g) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, మాధవధార ఉడా కాలనీ, మాధవ ధార మెయిన్ రోడ్, విశాఖపట్నం - 18.
h) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్య పేట, కాకినాడ.
i) రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదవరి జిల్లా.
j) తహసీల్దార్ వారి కార్యాలయం, దేవరపల్లి గ్రామం మరియు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
k) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా - 534313.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవ్వరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 25-03-2023
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఇ.ఐ.ఎ. నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, దుద్దుకూరు గ్రామము లోని సర్వే నెం.304P & 345/3P వద్ద 2.023 హెక్టార్ల ప్రాంతంలోని బల్లాస్ట్, రోడ్ మెటల్ & బండరాళ్ళు కొరకు మెస్సర్స్ కె.వి.ఆర్. గ్రానైట్ మెటల్ సప్లయిర్స్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. కంపెనీ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ కె.వి.ఆర్. గ్రానైట్ మెటల్ సప్లయిర్స్ డోర్ నెం. 2-95, శివాలయం వీధి, గౌరిపట్నం గ్రామము, దేవరలపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా-534313
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం : రెవెన్యూ సర్వే నెం.304P మరియు 345/3P, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా. విస్తీర్ణం : 2.023 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీమతి కొర్లపాటి బేబి, ప్రొప్రయిట్రిక్స్, మొబైల్ నెం.: 9381690144 చిరునామా : మెస్సర్స్ కె.వి.ఆర్. గ్రానైట్ మెటల్ సప్లయిర్స్, డోర్ నెం. 2-95, శివాలయం వీధి, గౌరిపట్నం గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా-534313, ఆంధ్రప్రదేశ్.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.30.0 లక్షలు (అక్షరాల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : బల్లాస్ట్, రోడ్ మెటల్ & మట్టి సాలీనా 42,237 ఘ.మీ./మైనింగ్
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :
   తేది : 27-04-2023
   సమయం: ఉదయం 11:00 గం॥లకు
   ప్రదేశం : మెస్సర్స్ హనుమ మెటల్స్ ఆవరణలో, ఆర్‌ఎస్ నెం. 164/2, 315/1, జిఎన్‌టి రోడ్, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు) :

a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ, ఏలూరు.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా
d) జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయం, పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీసర్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ - 520 010, ఆంధ్రప్రదేశ్.
e) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (యస్ఇఐఎఎ), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
f) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ.
g) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, మాధవధార ఉడా కాలనీ, మాధవ ధార మెయిన్ రోడ్, విశాఖపట్నం - 18.
h) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడీఏ, రమణయ్య పేట, కాకినాడ.
i) రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదవరి జిల్లా.
j) తహసీల్దార్ వారి కార్యాలయం, దేవరపల్లి గ్రామం మరియు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
k) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మడలం, తూర్పుగోదావరి జిల్లా.
l) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మడలం, తూర్పుగోదావరి జిల్లా.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవ్వరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 25-03-2023
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.